


ఆదివారం 29 జూన్ 2025 పేజీలు : 10

# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈఓ,ఉదయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను,జిల్లా ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, ఫిజియాలజి, అనాటమి, లైబ్రరీ, అనాటమీ, హెమటాలజి ల్యాబ్, లెక్చర్ హాల్ తదితర విభాగాలను సందర్శించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించి ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న..

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలి

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య, కల్పిస్తున్న వసతులను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం లోని మేడి పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కార్పొరేట్ స్థాయిలు వసతులను కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ బోధన ప్రక్రియలను పరిశీలించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన పద్ధతులను ...



# జూరాల ప్రాజెక్టుపై నీలినీడలు

జూరాల ప్రాజెక్టులోని ఇనుప తాళ్లు (రోప్‌లు) తెగిపోయాయి

మరోవైపు భారీగా వరద నీరు

12వ నంబరు గేటు నుంచి నీళ్లు లీకవుతున్నాయి

దీంతో ప్రాజెక్ట్ గేట్ల నిర్వహణపై విమర్శలు వినిపిస్తున్నాయి.

**మహబూబ్ నగర్**

జూరాల ప్రాజెక్టులోని ఇనుప తాళ్లు (రోప్‌లు) తెగిపోయాయి. మరోవైపు భారీగా వరద నీరు తరలివస్తోంది. అయితే 12వ నంబరు గేటు నుంచి నీళ్లు లీకవుతున్నాయి. దీంతో ప్రాజెక్ట్ గేట్ల నిర్వహణపై విమర్శలు వినిపిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.కృష్ణా బేసిన్‌లోని జూరాల ప్రాజెక్ట్ భద్రతపై నీలినీడలు - మిగతా2లో





## 15 రోజులుగా భగీరథ పైపు లికేజి

వృధా అవుతున్న భగీరత నీరు

కలుషితం అవుతున్న తాగునీరు

పట్టించుకోని అధికారులు

# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలి





**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ : జూన్ 28** ప్రజా జ్యోతి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య, కల్పిస్తున్న వసతులను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం లోని మేడి పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కార్పొరేట్ స్థాయిలు వసతులను కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ బోధన ప్రక్రియలను పరిశీలించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన పద్ధతులను ఈ సంవత్సరం కూడా కొనసాగించాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,ఉచిత నోటు పుస్తకాలు పాఠశాలకు మంజూరైన అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేసిన తరగతి గదిని పరిశీలించారు. గత సంవత్సరం పాఠశాలలో పదవ తరగతిలో నమోదైన ఉత్తీర్ణత శాతం సాధించి వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు.పదో తరగతిలో గత సంవత్సరం 51 మంది విద్యార్థులకు గాను 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని,పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయినా నలుగురు విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షల ద్వారా ఉత్తీర్ణత సాధించారని,పదో తరగతిలోతీర్ణత సాధించిన విద్యార్థులందరూ ఇంటర్మీడియట్ విద్యకు వివిధ గురుకుల, ప్రభుత్వ కళాశాలల్లో చదివేందుకు నమోదయ్యారని ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్ కు వివరించారు.పాఠశాలలో 213 మంది విద్యార్థులు 13 మంది ఉపాధ్యాయులున్నారని, పాఠశాల బాల, బాలికల విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించాలని ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.వెంటనే బాలికలకు మూడు యూనిట్లు, బాలురలకు నాలుగు యూనిట్లు మరుగుదొడ్లు మంజూరు అయ్యేలా ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీషు సబ్జెక్ట్ ఉపాధ్యాయుడిని వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా ఆంగ్ల ఉపాధ్యాయుడిని నియమించాలని డిఈవోకు ఆదేశాలు జారీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మేడిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు గౌడ్, జ్యోతి, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, సూర్య చైతన్య తదితరులు ఉన్నారు.

## జూరాల ప్రాజెక్టుపై నీలినీడలు

-మొదటిపేజీ తరువాయి

అలుముకుంటున్నాయి. తాజాగా నాలుగో గేట్ ఇనుప రోప్(తాళ్లు) తెగిపోవడంతో గేట్ల నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు ఎగువ నుంచి భారీ వరద తరలివస్తోంది. దీంతో ప్రాజెక్ట్ భద్రతపై వెంటనే చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**జూరాల ప్రాజెక్ట్ - ముఖ్యమైన అంశాలు:**

కృష్ణా బేసిన్ లోని తెలంగాణ పరిధిలో ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్(ఆత్మకూరు- గద్వాల మధ్య) ఉంటుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఈ ప్రాజెక్ట్ జలప్రదాయినిగా నిలుస్తోంది. ఈ జూరాల ప్రాజెక్ట్ 1997లో వినియోగంలోకి వచ్చింది. మొత్తం 67 రేడియల్ గేట్లు ఉన్నాయి. ఇందులో కొన్నిగేట్ల రోప్‌లు నీటి తాకిడితో తుప్పుపట్టాయి. అంతేకాకుండా కొన్ని గేట్ల నుంచి నీటి లీకేజీ సమస్య ఉంది.

గేట్ల మరమ్మత్తుల కోసం 2022లో రూ.11 కోట్లతో టెండర్లు పిలించారు. ఈ పనులు ప్రారంభయ్యాయి. అయితే అనుకున్నంత పురోగతి కనిపించటం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ప్రస్తుతం రోప్‌ల మార్పిడి పనులు జరుగుతున్నాయి. అయితే తాజాగా నాలుగో గేట్ ఇనుప రోప్ తెగిపోవడంతో ప్రాజెక్ట్ గేట్ల నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు ఎగువ నుంచి లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. 12 గేట్ల ద్వారా అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలుగా ఉంటుంది. దీని కింద 1.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

తాజా పరిస్థితులపై అధికారులు స్పందిస్తూ? మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. అయితే ముందస్తుగా వరద రావడం ఆటంకంగా మారిందని అంటున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు వచ్చిన ముప్పు ఏమీ లేదని అభిప్రాయపడుతున్నారు.

జూరాల ప్రాజెక్టులోని గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.

# ఫోన్ ట్యాపింగ్... తప్పుడు కథనాలంటూ దాడి

**హైదరాబాద్ :** హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో ఉన్న మహా న్యూస్ టీవీ చానల్‌పై భారత రాష్ట్ర సమితికి చెందిన కార్యకర్తలు దాడి చేశారు. కేటీఆర్ కు వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అభ్యంతరకర వార్తలు ప్రసారం చేస్తున్నారని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆరోపించారు. ఆఫీసు ఎదురుగా ఉన్న కార్లతో పాటు .. కార్యాలయం లోపలుకు చొచ్చుకు వెళ్లి దాడి చేశారు. రిసెప్షన్ తో పాటు స్టూడియోను కూడా ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు హఠాత్తుగా దాడితో ఉద్యోగు లంతా భయాందోళనకు గురయ్యారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ పై మహాన్యూస్ లో అభ్యంతరకర విషయాలు వస్తున్నాయని..తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఈ దాడి చేసినట్లుగా ప్రకటించుకున్నారు. దాడి సమయంలో మహా న్యూస్ స్టూడియోలో హీరో సూహాస్ ఉన్నారు తన కొత్త సినిమా ఉప్పుకప్పురంబు సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇంటర్వ్యూ ఇచ్చేందుకు వచ్చారు. దాడులతో ఆయన ఆందోళనకు గురయ్యారు. స్టూడియో ఎదురుగా ఉన్న ఆయన కారును కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు ధ్వంసం చేసినట్లుగా తెలుస్తోంది. దాడి తర్వాత ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. దాడి చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పై మండిపడ్డారు. అంతకు ముందు ట్యాపింగ్ వ్యవహారంలో తనతోపాటు పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్న వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరికలు జారీ చేశారు.




అబద్ధాలు అసత్యాలు దురుద్దేశపూర్వక ప్రచారాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. కొంతమంది వ్యక్తులు మీడియా ముసుగులో కావాలనే ఇలాంటి నీచమైన దుష్ప్రచారం చేస్తున్నారు. కావాలని కొన్ని మీడియా సంస్థలు మరియు కొంతమందితో జట్టు కట్టి ఒక ముఠాగా మారి చేస్తున్న దుష్ప్రచారంపై చట్టపరంగా తగిన సమాధానం చెబుతాము. గత కొన్ని నెలలుగా కొంతమంది విలేకరుల వేషం వేసుకున్న కొంతమంది మీడియా సంస్థల యజమానులు నా పైన వ్యక్తిగతంగా, మా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. పదేపదే వీరు చేస్తున్న వ్యక్తిత్వ హననం వలన మా కుటుంబ సభ్యుల పైన తీవ్రమైన దుష్ప్రభావం చూపిస్తున్నాయన్నారు. మీడియా రూపంలో వీరు చేస్తున్న దాడులు నా శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులను, పార్టీ శ్రేణులను బాధ కలిగిస్తున్నాయన్నారు. కేటీఆర్ ఇలాహెచ్చరికలు జారీ చేసిన కాసేపటికే మహా న్యూస్ పై కార్యకర్తలు దాడులు చేశారుఈ దాడి కేవలం ఒక భవనం మీద జరిగింది కాదని, ఇది నేరుగా పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ జర్నలిజం గురించి గొప్పగా మాట్లాడుతుందని, కానీ ఇప్పుడు ఏకంగా ఒక మీడియా కార్యాలయంపైకి తమ మనుషులను పంపి ధ్వంసం చేయించడం వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని విమర్శించారు. “మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ మద్దతుదారులు ఎంతోమందిపై సామాజిక మాధ్యమం వేదికగా అసత్య ప్రచారాలు చేశారు, దూషించారు. అప్పుడు మేము మీ ఇళ్ల మీదకు దాడులకు దిగామా?” అని ఆయన ప్రశ్నించారు.

ఇటీవల ఒక టీవీ యాంకర్ ఆత్మహత్య చేసుకున్న ఘటనలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరిపై ఆత్మహత్య ప్రేరణ ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీఆర్ఎస్ ఈ దాడికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. తమపై ఉన్న ఆరోపణలను కప్పిపుచ్చుకో వడానికి, భయానక వాతావరణం సృష్టించి మీడియా గొంతు నొక్కాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచిన మహా న్యూస్ ఛానెల్‌పైనే ఇప్పుడు దాడికి దిగడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ”మీరు కెమెరాలను పగలగొట్టగలరు కానీ నిజాన్ని కాదు. గొంతులను మూయించగలరు కానీ ప్రశ్నలను ఆపలేరు. ఒక ఛానెల్‌పై దాడి చేయగలరు కానీ జర్నలిజాన్ని అంతం చేయలేరు” అంటూ హెచ్చరించారు. ఇది కేవలం తప్పిదం మాత్రమే కాదని, చట్ట ప్రకారం నేరమని స్పష్టం చేశారు.

# బాల్య వివాహాలు చేయడము చట్ట పరమైననేరం..

**జిల్లా సివిల్ జడ్జి మహ్మద్ మునవర్ హుస్సేన్**




**దేవరకద్ర జూన్ 28 ప్రజాజ్యోతి** సమాజంలో తల్లిదండ్రులు పిల్లలకు బాల్య వివాహాలు చేయడము చట్టపరమైన నేరము అని జిల్లా సివిల్ జడ్జి మహమ్మద్ మనోహార్ హుస్సేన్ అన్నారు. శనివారము మండల పరిధిలోని దోకూరు సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని చట్టాల గురించి తెలియచేస్తూ తప్పనిసరి విద్య హక్కు చట్టం గురించి వివరించారు.ప్రతి ఒక బాలలకు విద్య అవసరం, ప్రతి ఒక్కరికి సమానంగా విద్యను అందించాలి. బాలల అందరు మంచిగా చదివి తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలి. అన్ని రంగాలలో సమానంగా పాల్గొని విజయాన్ని సాధించాలని అని తెలియచేసినారు. చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ ల గురించి బాలల హక్కుల మరియు వారి భాధ్యత ల గురించి, చెప్పారు. లీగల్ సర్వీసెస్ ఆక్ట్ గురించి తెలిపా రు. ఈ అవకాశాన్ని మరియు మీకు ఏమైనా సమస్యలు వుంటే లోక్ అదాలత్ ను సంప్రదించగలరని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినిలకు ఫోక్స్ యాక్ట్ పైన, బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలపైన, విద్య హక్కు చట్టం గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. లోక్ అదాలత్ ద్వారా ఏదైనా వివాదాలు ఉంటే పరిష్కరించడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. ఈ సదస్సులో జిల్లా అడ్వకేట్ రవికుమార్ యాదవ్ ఎస్సై నాగన్న కేజీబీవి పాఠశాల స్పెషల్ అధికారి అనురాధ,ఎంఈఓ బలరాం మరియు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఎల్ ఎస్ యు సి కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సనాతన హిందూ ధర్మాన్ని పాటించాలి




**దేవరకద్ర జూన్ 28 ప్రజాజ్యోతి** సమాజంలో ప్రతి ఒక్కరు కూడా సనాతన ధర్మాన్ని అలాగే హిందూ ధర్మాన్ని కచ్చితంగా పాటించాలని సుందరకాండ పారాయణ కర్త దీక్షితుల సుబ్రమణ్యం అన్నారు. దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో దేవరకద్ర విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి సుందరాకాండ పారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సుందరాకాండ పారాయణము వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒకరు కూడా ఇందు ధర్మాన్ని అలాగే సనాతన ధర్మాన్ని కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. సుందరాకాండ పారాయణము వినడం వల్ల జ్ఞాపకశక్తి మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, హరికాంత్ నాగేష్ చెన్నారెడ్డి ఆంజనేయులు బుచ్చన్న నిరంజన్ రామస్వామి కృష్ణయ్య చెన్నప్ప గురవయ్య రామకృష్ణారెడ్డి ఆనందు ఆలయ అర్చకులు ప్రాణేష్ చారి సంజీవ చారి, మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# అపర చాణక్యునికి ఘన నివాళి



**నాగర్ కర్నూల్ జిల్లా....**భారతదేశ మాజీ ప్రధాని.. మౌనముని.. దేశ అత్యున్నత పురస్కార భారతరత్న గ్రహీత, బహుభాషా కోవిదుడు తెలంగాణ ముద్దు బిడ్డ స్వర్గీయ శ్రీ పీవీ నరసింహారావు గారి 104 వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం నాగర్ కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ బస్ స్టాప్ వద్ద గల పి. వి. నర్సింహారావుగారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బ్రాహ్మణ సంఘం కార్యదర్శి దుర్గి శ్రీకాంత్ శర్మ, ప్రతినిధులు భరత్ కుమార్, జి. మురళీధర్ రావు, కళ్యాణ్ కృష్ణారావు. ప్రకాష్ శర్మ, వంశీమోహన్, ప్రసాద్ రావు, పి.రామమోహన్, భార్గవి, హరికృష్ణ శర్మ మరియు పి.వి. అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి వార్తకు స్పందన..

**పారిశుద్ధ్య పనులు ప్రారంభం..**



**దేవరకద్ర జూన్ 28 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీలో పడకేసిన పాశుద్ధ్యం అనే వార్త శనివారము ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితం కావడంతో ఆ వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి గ్రామంలో జెసిబి ద్వారా పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఇకముందు పనుల విషయంలో ఎటువంటి జాప్యం ఉండదని అధికారులు తెలిపారు. మున్సిపల్ కార్మికులు కూడా వాడవాడలో పేర్కొని పోయిన డ్రైనేజీ ను తొలగించారు.

## మీడియా మీద దాడి ప్రజాస్వామ్యం మీదనే దాడి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 28 జూన్ ( ప్రజా జ్యోతి)** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ ఈరోజు హైదరాబాద్ లో మహా న్యూస్ చానెల్ ఆఫీస్ మీద టిఆర్ఎస్ కి సంబంధించిన వారు దాడి చేయడం ప్రజాస్వామ్యం మీద దాడి చేయడం పత్రికల హక్కులను కాలరాయడమే అన్నారు నారాయణపేట సిపిఐ (ఎంఎల్) డివిజన్ కార్యదర్శి కాశీనాథ్. ఆయన మాట్లాడుతూ పత్రికల మీద దాడి విలేకరుల మీద దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రోజురోజుకు పత్రిక విలేకరుల మీద ఆఫీసుల మీద దాడి చేయడం వారి హక్కులని కాలరాయడమే అన్నారు. పత్రిక విలేకరులకు ప్రభుత్వాలే రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు హైదరాబాద్లో ని మహా న్యూస్ ఆఫీస్ మీద దాడి చేయడన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాడి చేసిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే రాజకీయ పార్టీ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ప్రోత్సహించడం కూడా సిగ్గుచేటని అలాంటి వారిని పార్టీల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు అలాగే సమాజంలో పత్రికా విలేకరుల హక్కులను ప్రభుత్వమే కాపాడాలని డిమాండ్ చేశారు.

## బిసి కాలనీలో వెలిగిన కరెంటు లైట్లు..

**ప్రజా జ్యోతి వార్తకు స్పందన..**



దేవరకద్ర జూన్ 28 ప్రజా జ్యోతి దేవరకద్ర కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ నందు బీసీ నగర్ కాలనీలో గత మూడు రోజుల నుంచి కరెంటు లేక ప్రజలు అనేక ఇబ్బందులు అవుతున్నారని ఈ వార్త శనివారము ప్రజా జ్యోతి దినపత్రికలో రావడంతో అధికారులు స్పందించి వెంటనే ఆ కాలనీలో విద్యుత్ సమస్యలు పరిష్కారం చేసి కరెంటు దీపాలు వెలిగించారు. కాలనీలో కరెంట్ దీపాలు వెలిగించినందుకు సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అక్రమాలను అరికట్టాలి

-కృష్ణవేణి స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి పై,డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలి

-ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 28:** శనివారం అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రయివేట్ పాఠశాలలు చేస్తున్న దోపిడీ పైన తెలంగాణ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేస్తూ అనంతరం ఎమ్మార్వోకి వినతిపత్రం ను అందజేయడం జరిగింది.విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ..ప్రవేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలి ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి డ్రెస్సులు బుక్కులు ఇతరత్రా అనేక రూపాల్లో జరుగుతున్న దోపిడి చేస్తున్న పాఠశాలలో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.ఐజ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ప్రైవేట్ స్కూలు యజమాని చేస్తున్న అక్రమ దోపిడిని అక్రమ అరాచకాల పైన కఠినమైన చర్యలు తీసుకొని ఆ స్కూలు యొక్క గుర్తింపును రద్దు చేయాలి.ప్రవేట్ పాఠశాలలు చేస్తున్న దోపిడికి అడ్డుకట్ట వేయకుండా వాటిని ప్రోత్సహిస్తున్న ఐజ మండల ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రయివేట్ స్కూల్ 25% సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలి ఫీజుల నియంత్రణ చట్టం ను కచ్చితంగా అమలు చేయాలి.ఐజ మండలంలో పట్టపగలే నడిరోడ్డు మీద శ్రీ కృష్ణవేణి ప్రయివేట్ స్కూల్ యజమాని పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు అమ్ముతా ఉంటే ఎంఈఓ చర్యలు తీసుకోకపోవడం పైన జిల్లా గతంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. ఎంఈఓ కి ఫోన్ చేస్తే ఎంఈఓ మాట్లాడుతూ నాకు ప్రొటెక్షన్ ఇస్తే వస్తాను అనడం విడ్డురంగా ఉంది. అడ్డంగా దొరికిన కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఇది విద్యా వ్యవస్థకు సిగ్గుచేటు.అధికారులే ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తే మరియు ప్రభుత్వ బదులు ఏం కావాలి అని అన్నారు. బోనఫైడ్, టీసి లకు 10వ తరగతి విద్యార్థులకు 2000/-వరకు వసూలు జిల్లా లో ఫీజులు ఇష్టారీతిన పెంచిన యాజమాన్యం 10 వ తరగతి 2024-25 లో 28000/- ఫీజు ఉంటే 2025-26 విద్యా సంవత్సరం లో 34000/- వరకు పెంపు.కృష్ణవేణి స్కూల్లో పనిచేస్తున్న వర్కర్స్ ను టీచర్స్ డ్రైవర్స్ ను తీసుకువెళ్లి ఎంఈఓ ఆఫీస్ వద్ద ధర్నా చేయించి దానికి ఎంఈఓ సపోర్ట్ చేయడం అనేది ఇది ఎంతవరకు సమంజసం అని డిమాండ్ చేశారు. ఒక మండల విద్యాధికారి కింద కూర్చొని ఆ స్కూల్ యజమానానికి సపోర్ట్ చేయడం అంటే దీన్ని ఎట్లా అర్థం చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా నిన్న విద్యార్థి సంఘం నాయకులు శ్రీ చైతన్య స్కూల్ దగ్గరికి బుక్ ఉన్నాయి అనే సమాచారంతో వెళితే అక్కడికి కూడా ఈ కృష్ణవేణి స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి వాళ్ళ డ్రైవర్స్ ను పంపించి దాడికి పాల్పడడం అంటే సిగ్గు చేటు.తక్షణమే డిఇఓ ఎంఈఓను ఆ గొడవలో ఉన్న కృష్ణవేణి స్కూల్ యాజమాని మధుసూదన్ రెడ్డి పైన మరియు ఆ స్కూల్ డ్రైవర్స్ ఎవరెవరు ఉన్నారో ఎంక్వయిరీ చేసి వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి సంఘం నాయకులు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి. బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,బీఆర్ఎస్ యువజన సమన్వయ కర్త మాల మల్లికార్జున్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా,బీఆర్ఎస్వి మాజీ టౌన్ అధ్యక్షుడు వీరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,పి డై ఎల్ జిల్లా అధ్యక్షుడు దానయ్య,హరీష్, టీఎన్ఎస్ఎఫ్ సుభాన్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు



-పరమశివునికి మహాన్యాస రుద్రాభిషేకాలు

**నాగర్ కర్నూల్ : జూన్ 28ప్రజా జ్యోతి** శ్రీ విశ్వవసు సంవత్సరం ఆషాఢ మాసం శుక్లపక్షం తదియ శనివారం బిజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిలతైల అభిషేక,అర్చన,తదియ ప్రత్యేక పూజలు,అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయని ఆలయ ప్రధాన అర్చకులు గర్వమఠం విశ్వనాథ శాస్త్రి ప్రకటనలో తెలిపారు.భక్తులు ప్రతి అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని ఈ మాసంలో శనేశ్వర స్వామిని పూజించిన, ఆరాధించిన విశేష పలితం ఉంటున్నదన్నారు. గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల రుద్రాభిషేకపూజలు, అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు నిర్వహించి అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలను పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గర్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కి భక్తుల పూజలు



మల్దకల్ జూన్28(ప్రజాజ్యోతి ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గద్వాల కు చెందిన గుడిసే శంకర్ దంపతుల ఆధ్వర్యంలో అన్న దానం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో రవి, చంద్రశేఖర రావు,తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలు ను సందర్శించిన న్యాయ సేవాసంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తానా



నాగర్ కర్నూల్ : జూన్ 28 ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారసంస్థ సెక్రెటరీ నసీమ్ సుల్తానా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సబ్ జైలును సందర్శించారు.ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకుని,ఏమైనా సమస్యలుంటే ఎవరికైనా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేనిచో వారికి సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని అన్నారు.ప్రతి ఒక్కరిని వారి వివరాలు అడిగి తెలుసుకుని జైలు పరిసరాలను , వంట గదిని,ఖైదీలకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు.కోర్ట్ సిబ్బంది కేశవ రెడ్డి. జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# గుడిపల్లిలో 15 రోజులుగా భగీరథ పైపు లికేజ



వృధా అవుతున్న భగీరత నీరు

కలుషితం అవుతున్న తాగునీరు

పట్టించుకోని అధికారులు

**నాగర్ కర్నూల్ : జూన్ 28** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో గత 15 రోజులుగా మిషన్ భగీరత పైప్ లైన్ లికేజితో నీరు వృధా కావడంతో పాటు నీరు కలుషితం అవుతున్నా పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు అధికారులతీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నీరు లికేజి అవుతున్నా అధికారులకు సమాచారమిచ్చామని పంచాయతీ కార్యదర్శి తమకు సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లికేజిని సరిచేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వైద్య సేవల్లో జిల్లా ఆసుపత్రికి మంచి పేరు తేవాలి







**-ఆరోగ్యశ్రీ సీఈఓ పి.ఉదయ్ కుమార్**

**నాగర్ కర్నూల్ : జూన్ 28**ం(ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈఓ,ఉదయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను,జిల్లా ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, ఫిజియాలజి, అనాటమి, లైబ్రరీ, అనాటమీ, హెమటాలజి ల్యాబ్, లెక్చర్ హాల్ తదితర విభాగాలను సందర్శించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించి ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కొత్తగా సమకూర్చే సదుపాయాలు తదితర వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కొత్త సదుపాయాలు, పరికరాలు, యంత్రాలు అవసరం గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఆదేశించారు. సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. జిల్లా ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా,తమ దృష్టికి తేవాలని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని,ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసేలా అత్యధిక నిధులు ఖర్చు చేస్తుందని ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని,వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా అందరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని,తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని, వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవిని ఆదేశించారు. తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని వారు సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలని, ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట వైద్య ఆరోగ్యశాఖ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు, వైద్య విభాగాల వైద్యులు, కళాశాల వైద్య అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

# అవయవదానం ద్వారా నలుగురికి జీవం

**శివ ప్రసాద్ నిజమైన మానవతావాదికి నిలువెత్తు ఉదాహరణ**

**పుట్టెడు దుఃఖంలోనూ మహా త్యాగం చేసిన కావలి కుటుంబానికి నా హృదయపూర్వక నమస్సులు**

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల : జూన్ 28 ప్రజా జ్యోతి** ఓ యువ లాయర్ కావలి శివ ప్రసాద్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో, శివ ప్రసాద్ కుటుంబం తీసుకున్న అవయవదానం నిర్ణయం ఎంతో ఉదాత్తమైనదని పేర్కొన్నారు.పుట్టెడు బాధలోనూ మరో నలుగురికి జీవం ఇవ్వాలనే త్యాగస్ఫూర్తి ఇది సాధారణంగా ఎవరికీ సాధ్యం కాదు. ఇది నిజమైన మానవతా విలువల గుర్తింపు. శివ ప్రసాద్ తమ జీవితాంతం సేవ చేసేందుకు అవకాశం అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. కావలి కుటుంబ సభ్యులకు నా గౌరవభారిత నమస్సులు. వారు చూపిన ఉదారత సమాజానికి గొప్ప



ఉదాహరణ. శివ ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు

## సాయిచంద్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..



**దేవరకద్ర జూన్ 28 ప్రజాజ్యోతి** మక్తల్ నియోజకవర్గ పరిధిలో అమరు చింత మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గాయకుడు వేద సాయి చందు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సింగల్ విండో అధ్యక్షుడు నరేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## న్యాయ విద్యార్థి మరణంలో కూడా ముగ్గురికి ప్రాణదానం

**-ఘర్షణలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన కావాలి శివకుమార్ అవయవాల దానం చేసిన తల్లిదండ్రులు**



**జడ్చర్ల : జూన్ 28 ప్రజా జ్యోతి** మరణించిన తర్వాత కూడా అవయవదానం ద్వారా ముగ్గురు వ్యక్తుల ప్రాణాలు కాపాడారు న్యాయ విద్యార్థి కావలి శివకుమార్ 22 జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కావలి శివకుమార్ ఈనెల 17న హైదరాబాద్లో బల్కంపేట లో అపార్ట్మెంట్ వద్ద జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అప్పటినుండి కోమాలో ఉన్న కావాలి శివకుమార్ బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు శివకుమార్ తండ్రి అయిన కావలి నరసింహ కు తెలపడంతో అవయవ దానానికి ముందుకొచ్చారు దీంతో జీవన్ దాన్ ఫౌండేషన్ సభ్యులు కావలి పేషెంట్లకు అమర్చడంతో మరో ముగ్గురికి ప్రాణదానం చేసినట్లు అయింది ఇలా మరణించిన తర్వాత అవయవాలను దానం చేయడం ద్వారా మరికొందరు ప్రాణాలు కాపాడచ్చని ఈ విధంగా మరణించిన తర్వాత కూడా అవయవ దానం ద్వారా సభ్యులు తెలిపారు కుమారుడి మరణంతో పుట్టెడు దుఃఖంలో కూడా అవయవదానానికి ముందుకొచ్చిన శివకుమార్ తల్లిదండ్రులను వారు అభినందించారు కాగా ఈ నెల 17న బల్కంపేటలో అపాయింట్మెంట్ వద్ద శివకుమార్ ఘర్షణ కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.